531) దేశాళం/హుసేని

ప॥ నాకు నాకే సిగ్గయ్యీ్యాని నన్ను జూచుకొంటేను । చేకొని నీవే మన్నించ జెయ్యోగ్గేగాని ।

చ॥ సేయరానిపాపములు సేసివచ్చి యేనోర । నాయెడ నిన్ను వరములడిగేను ।
కాయముతో నింద్రియకింకరుడనై యేమని । చేయార నీబంటునని చెప్పుకొనేను ॥

చ॥ వేగిలేచి సంసారవిధులకే వొడిగట్టి । యేగతిగొసరి నేపై నేట వేసేము ।
ఆగడపు బంగారుకాతుమనేన( య ?)మ్ముకొని । భోగపుమోక్షము నెట్టు వొందించు మనేము ॥

చ॥ కలుపుట్టుగుబదుకు కాతలకు వెచ్చపెట్టి । వలసి నేడెట్టు నీవార మయ్యేము ।
నెలవై శ్రీవెంకటేశ నీవె కరుణించితివి । బలిమిసేసి నీకెట్టు భారము వేసేము ॥